జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 పేజీలు : 14




2 లో..

అక్టోబర్ 9న నల్గొండలో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

# జల సంరక్షణలో నల్గొండ జిల్లాకు జాతీయ పురస్కారం

### హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు

నల్గొండ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): జల సంరక్షణ మరియు ప్రజల భాగస్వామ్యం (జల్ సంచయ్ ఔర్ జన్ భాగీదారీ - జె ఎస్ జె బి) విభాగంలో తెలంగాణలోని నల్గొండ, ఆదిలాబాద్, మరియు మంచిర్యాల జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారాలు ప్రకటించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ?దక్షిణ భారత దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి పోటీ పడిన జిల్లాల్లో తొలి మూడు స్థానాలను తెలంగాణ జిల్లాలే దక్కించుకోగా, అందులో నల్గొండ జిల్లా? ఈ పురస్కారం కింద రూ. 2 కోట్ల రూపాయల పురస్కారం పొందింది.? ఈ అద్భుతమైన గుర్తింపు సాధించినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని, జిల్లాల అధికారులను, ప్రజలను అభినందించారు. ఈ విజయం భవిష్యత్తులో మరింత గొప్ప లక్ష్యాలను సాధించడానికి స్ఫూర్తినిస్తుందని ఆయన పేర్కొన్నారు. జల సంరక్షణ లో జిల్లాకు జాతీయ స్థాయి అవార్డు రావడం పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పందిస్తూ నల్గొండ జిల్లాకు ఇలాంటి అవార్డు రావడం మొదటిసారి అని, ఈ ఘనత ఉపాధి హామీ సిబ్బందికే దక్కుతుందని అన్నారు. ఇందుకు కృషి చేసిన సంబంధిత జిల్లా అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది ప్రజలకు ఆమె అభినందనలు తెలియజేశారు.





## మాతృభాష, సంస్కృతికి విద్యార్థి దశ నుంచే బీజం పడాలి

మాతృ భాషను కాపాడుకోవాలి......

2 లో..

శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

## సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌ని వినియోగం లోకి తీసుకురావాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



పేజీ 2

గురువారం సూర్యాపేట పట్టణంలోని సమీకృత వెజ్ ,నాన్ వెజ్ మార్కెట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి గాలి వెలుతురు రావట్లేదని వ్యాపారస్తులు మార్కెట్ ని వినియోగించటం లేదని దానికి ప్రత్యామ్నాయంగా గాలి,వెలుతురు వచ్చే విధంగా చేసి వ్యాపారస్తులు క్రయ విక్రయాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు.



2 లో..

## పారదర్శకంగా వైన్ షాపుల నోటిఫికేషన్ రిజర్వేషన్ కేటాయింపు

2025-27 సంవత్సరానికి సంబంధించి వైన్ షాప్ ల నోటిపికేషన్ రిజర్వేషన్ కేటాయింపులు లాటరీ ద్వారా పారదర్శకంగా కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.

## జిల్లాలో సన్నబియ్యం పంపిణీకి ప్రత్యేక సంచులు

నల్గొండ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):

తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్న సన్నబియ్యం కోసం ప్రత్యేక సంచులను అందుబాటులోకి తీసుకువచ్చింది. దానిలో భాగంగా నల్లగొండ జిల్లాకు 4. 65 లక్షల సంచులను మండల స్థాయి గోదాములకు పంపించడం జరిగింది. ఇట్టి సంచులను జిల్లాలోని రేషన్ కార్డుదారులకు ఒకటి చొప్పున ఈనెల రేషన్ తోపాటు అందజేయనున్నారు. "రేషన్ కార్డుపై అందరికీ సన్నబియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం" అనే నినాదంతో ఇట్టి సంచులు ముద్రితమైనాయి.



# మాతృభాష, సంస్కృతికి విద్యార్థి దశ నుంచే బీజం పడాలి

### మాతృ భాషను కాపాడుకోవాలి......

### శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండ సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

"తెలంగాణ భాష, సమగ్ర పరిశీలన" గ్రంథాన్ని ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డితో కలిసి ఆవిష్కరించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాతృభాష, సంస్కృతికి విద్యార్థి దశ నుంచే బీజం పడాలని, కానీ ప్రస్తుత సమకాలీన పరిస్థితులు అందుకు భిన్నంగా మారుతున్నాయని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం అబిడ్స్ బొగ్గులకుంట లోని తెలంగాణ సారస్వత పరిషత్ లో తెలంగాణ భాష సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య గంటా జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన " తెలంగాణ భాష సమగ్ర పరిశీలన " గ్రంథాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి గారితో కలిసి ఆ గ్రంథాన్ని గుత్తా సురేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ చిన్న నాటి నుంచే పిల్లలకు మాతృభాష దూరమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మాతృభాష తెలుగులో మాట్లాడాలని పిల్లలను గద్దించి చెప్పే



పరిస్థితులు నేడు వచ్చాయని ఆయన అభిప్రాయపడ్డారు. పాఠశాలల ప్రాంగణాల్లో, ఉపాధ్యాయులతోనే మాతృభాష పరిరక్షణ సాధ్యమవుతుందని ఆయన అన్నారు. భాషా, సంస్కృతి లేనప్పుడు గురు శిష్యులు, తల్లిదండ్రులు పిల్లల మధ్య కూడా బంధాలు కృత్రిమంగా మారుతున్నాయని గుత్తా సుఖేందర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మాతృభాష తెలుగులో పరిరక్షించాల్సిన ఆవశ్యకత ఉందని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మాతృభాష పరిరక్షణ ప్రభుత్వ పాఠశాలల్లోనే అమలు అవుతోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో 18 లక్షల ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, ప్రైవేట్ పాఠశాలల సంఖ్య 36 లక్షలు ఉన్నాయని, దీన్ని బట్టి మాతృభాష పరిరక్షణ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష తెలంగాణ ప్రాంతంలోనే పుట్టిందని, ఆంధ్రప్రదేశ్ లో కాదని అన్నారు. శాతవాహనుల కాలం నుంచి చివరి నిజాం వరకు తెలుగు భాష ఉందని, అయితే తెలంగాణ ప్రాంతంలో ఉర్దూ ప్రభావం ఉండడం వల్ల యాస మారిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతం ముఖ్యంగా హైదరాబాద్ మినీ ఇండియా వంటిదని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ భాషను అపహాస్యం చేశారని అన్నారు. ప్రముఖ కవి అమ్మంగి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 9న నల్గొండలో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

### కుల మతాలకు అతీతంగా ఉర్సు ఉత్సవాలు

### గంధం ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు

### గంధం ఊరేగింపులో పాల్గొననున్న.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### ఉర్సు గోడపత్రికను ఆవిష్కరించిన గుమ్మల

**నల్గొండ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)**



నల్గొండ జిల్లా కేంద్రంలోని హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి ఉర్సు కమిటీ, ఇనాంధార్ ముతవల్లి ల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి దర్గా గణనీయమైన చరిత్ర కలిగి ఉందని, ప్రతి సంవత్సరం దేశంలోని పలు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారని తెలిపారు. అక్టోబర్ 9న గంధం ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికే అధికారులకు ఆదేశించారని అన్నారు. ప్రతిసారి లాగానే ఈసారి దాదాపు నెల రోజుల పాటు ముతవల్లీలు ఇనాంధార్ల ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా కన్నుల పండుగలా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఉత్సవాలు గంగా జమున తహజీబ్ కు నల్లగొండ హజరత్ సయ్యద్ షా లతీఫుల్ల ఖాద్రి దర్గా నిదర్శనమని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ఈ ఉర్సు ఉత్సవాలు ఎన్నో సంవత్సరాలుగానిర్వహించడం నల్లగొండ కే గర్వకారణమని తెలిపారు.దర్గా ఘాటు రోడ్డుకు మంత్రి కోమటిరెడ్డి ప్రత్యేక చొరవతో పనులు ప్రారంభమైనప్పటికీ, కొందరు కావాలనే రాజకీయ దురుద్దేశంతో అడ్డంకులు సృష్టిస్తున్నారని మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. గంధం ఊరేగింపులో స్వయంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు.అనంతరం గుమ్మల మోహన్ రెడ్డి అధికారులు ఉర్సు కమిటీ సభ్యులు ఇనాంధార్ మూతవల్లిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉర్సు గోడపత్రికను ఆవిష్కరించారు. కమిటీ, ఇనాంధార్ మూతవల్లిలు దర్గా ప్రాంగణంలో మౌలిక సదుపాయాల మెరుగుదలపై నివేదికను మున్సిపల్ అధికారి డి .ఈ అశోక్ కు అందజేశారు.అక్టోబర్ 9న స్థానిక మదీనా మసీదు నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి చేతుల మీదుగా గంధం ఊరేగింపు, 10న దీపాలంకరణ, 11న ప్రముఖ ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి డి.ఈ. అశోక్, మాజీ కౌన్సిలర్ నవీన్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు ఇబ్రహీం, ఇంతియాజ్, సిపిఎం నాయకులు హాశం సాబ్, మసి అడ్వకేట్, ఇనాంధార్ ముతవల్లీలు సయ్యద్ సమీయుల్లా ఖాద్రి, సయ్యద్ గౌస్ ఉల్లా ఖాద్రి, సయ్యద్ ఉబేద్ ఖాద్రి, సల్మాన్ ఖాద్రి, అవైయిస్ ఖాద్రి, తబరేస్ ఖాద్రి, రయ్యన్ ఖాద్రి, ఉర్సు కమిటీ వైస్ ప్రెసిడెంట్లు హాశం, దాగూర్ అడ్వకేట్, ఇంతియాజ్ హుస్సేన్, జనరల్ సెక్రటరీ సమద్, కమిటీ సభ్యులు జియావుద్దీన్,పాషా, ఇర్ఫాన్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత వెజ్,నాన్ వెజ్ మార్కెట్ ని వినియోగం లోకి తీసుకురావాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):గురువారం సూర్యాపేట పట్టణంలోని సమీకృత వెజ్ ,నాన్ వెజ్ మార్కెట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి గాలి వెలుతురు రావట్లేదని వ్యాపారస్తులు మార్కెట్ ని వినియోగించటం లేదని దానికి ప్రత్యామ్నాయంగా గాలి,వెలుతురు వచ్చే విధంగా చేసి వ్యాపారస్తులు క్రయ విక్రయాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు.వచ్చే శనివారం రోజు మార్కెటింగ్ అధికారులతో, మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి మార్కెట్ ను ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ 31 కోట్ల రూపాయలతో నిర్మించిన వెజ్,నాన్ వెజ్ సమీకృత మార్కెట్ కార్యాలయం రైతులకు,ప్రజలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ కే సీతారా మారావు,ఆర్డీఓ వేణు మాధవ్,మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి,మార్కెట్ కార్యదర్శి మహమ్మద్ ఫసియుద్దిన్,మార్కెటింగ్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా వైన్ షాపుల నోటిఫికేషన్ రిజర్వేషన్ కేటాయింపు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): 2025-27 సంవత్సరానికి సంబంధించి వైన్ షాప్ ల నోటిఫికేషన్ రిజర్వేషన్ కేటాయింపులు లాటరీ ద్వారా పారదర్శకంగా కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో నల్గొండ జిల్లాలోని (154 ) వైన్ షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు నిర్వహించారు. వీటికి శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. మొత్తం 154 షాపుల కు గాను గౌడ వర్గానికి 34,ఎస్ సి లకు 14,ఎస్ టి లకు 4 షాపులను లాటరీ ద్వారా కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.తక్కినవి ఓపెన్ ఫర్ ఆల్ కేటగిరీ లో కేటాయించినట్లు వెల్లడించారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్, బి సి సంక్షేమ అధికారి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శశికళ ,గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, తదితరులు ఈ లాటరీ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను వెంటనే గుర్తించాలి ..జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి






నల్గొండ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): నూతనంగా ఏర్పాటైన గట్టుపల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను వెంటనే గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె గట్టుప్పల్ తహసిల్దార్, కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆయా ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి స్థలాలను గుర్తించాలని, ఇదివరకే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అయితే ప్రస్తుతం గుర్తించిన స్థలం అనువుగా లేనందున మరో స్థలాన్ని వెంటనే గుర్తించి మ్యాప్ తో సహా సమర్పించాలని చండూర్ ఆర్డీవో శ్రీదేవి ని ఆదేశించారు. స్థలం గుర్తింపు తర్వాత ఆయా ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ రాములు, ఎంపీడీవో వరలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# శ్రీ కాత్యాయని దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు





**కోదాడ టౌన్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నాలుగోవ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ కాత్యాయని దేవి రూపంలో దర్శనం ఇచ్చారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, బ్యాటరీ చారి బాడిశా సత్యం, అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ దేవి శరన్నా వరాత్రి ఉత్సవాలు

## 108 కళాశాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు

## పీటలపై కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అన్నదాతలు కుందూరు జైపాల్ రెడ్డి దంపతులు ,గింజుపల్లి సురేష్ దంపతులు

## అన్నదానం ప్రారంభించిన దాతలు జైపాల్ రెడ్డి, గింజుపల్లి సురేష్





**కోదాడ టౌన్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**

కోదాడ నయా నగర్ 13వ వార్డులో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆజారామంగా కొనసాగుతున్నాయి. గురువారం కాత్యాయనీ రూపంలో దర్శనం ఇచ్చిన అమ్మవారికి భక్తులు 108 కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు జరిపారు. పీటలపై అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల ఇంచార్జ్ కుందూరు జైపాల్ రెడ్డి దంపతులు, గింజుపల్లి సురేష్ దంపతులు కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 2000 మంది భక్తులకు అన్నదాతలుగా కుందూరు జైపాల్ రెడ్డి సురేష్ దంపతులు వ్యవహరించి అన్నదానాన్ని ప్రారంభించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నయా నగర్ శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు భక్తులు ఉన్నారు.

# యాక్సిడెంట్ లో కాలు కోల్పోయిన కేశవరపు శ్రీనివాస్ కు ఆర్థిక సహాయం అందించిన రాపోలు నవీన్ కుమార్



**నేరేడుచర్ల సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

స్థానిక నేరేడుచర్ల మండలం జానల్దీన్న గ్రామపంచాయతీ పరిధిలోనీ కార్పెంటర్ పనిచేసుకొనే కేశవరపు శ్రీనివాస్ గత సంవత్సరం క్రితం యాక్సిడెంట్ జరిగినది హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స తరువాత నెల క్రితం తన కుడి కాలుని తొలగించిన విషయం తెలుసుకొని హుజుర్నగర్ నియోజకవర్గ బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ శ్రీనివాస్ ఇంటికి వెళ్లి పరామర్శించి పదివేల రూపాయలు మరియు రానున్న దసరా పండగ సందర్భంగా తన కూతురికి కొత్త బట్టలు మరియు స్వీట్స్ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమం లో నవీన్ కుమార్ మాట్లాడుతూ మన చేసే చిన్న సాయం వలన, ఈ ప్రపంచం ఏమి మారిపోదు, కానీ.. సాయం పొందిన వారి ప్రపంచం, కచ్చితంగా మారుతుంది, ఆ ప్రపంచంలో మీ స్థానం ప్రత్యేకంగా మిగులుతుంది అని కాబట్టి దాతలు ముందుకు వచ్చి శ్రీనివాస్ కుటుంబానికి సహాయం చెయ్యాలి అని కోరారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు దాతలు నుండి సహాయం కావాలి అని తనకు ఎవరైనా రోబోటిక్ కాలు తీసుకోవడానికి సహాయపడగలరు అని అభ్యరించారు ఈ కార్యక్రమం లో సామజిక కార్యకర్త తకెళ్ళ నాగార్జున, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి, సారెడ్డి సుబ్బారెడ్డి, ఒగ్గు రవి పాల్గొన్నారు

# యువజన కాంగ్రెస్ నాయకుడు ముఖేష్ యాదవ్ అకాల మృతి

**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు అబ్బన గోని ముఖేష్ యాదవ్ మరణం పట్ల కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చలమల కృష్ణారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఖర్చుల నిమిత్తము 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు మాజీ ఎంపీటీసీ రాసమల్ల యాదయ్య, చిలువేరు నరసింహ, చెక్క నరసింహ, అంది నరేష్ యాదవ్, రత్తిపల్లి యాదయ్య, పెద్దగోని విష్ణు తదితరులు పాల్గొన్నారు. అబ్బన గోని ముఖేష్ యాదవ్ మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.



# దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా తులసి నాటిన బిజెపి నాయకుడు

**ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 25 (సుధా జ్యోతి)**

దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపు మేరకు ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి రాగటి మత్స్యగిరి గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి ఆవరణలో అమ్మ పేరు మీద తులసి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయ్ సిద్ధాంతాలను స్మరించుకుంటూ పార్టీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా తులసి నాటడం ఎంతో సత్కార్యం అని పేర్కొన్నారు.



# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు జన్మదిన వేడుకలు

తుంగతుర్తి, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి):
తుంగతుర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.




నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు, అంతకుముందు శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,తునికి సాయిలు, దుర్గయ్య, యాదగిరి, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ తడకమల్ల రవికుమార్ దేశబోయిన హరీష్, గోపగాని వెంకన్న, అశోక్,నాగమల్లు, వెంకటేష్, మల్లేష్, మల్లికార్జున్, నరేష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# వెల్దేవి గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది లేక అవస్థలు పడుతున్న గ్రామ ప్రజలు

**అడ్డగూడూరు సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి).-.**



అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది లేక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.గ్రామంలోని రోడ్లపై చెత్తా చెదారం లేకుండా చూసుకోవాల్సిన సిబ్బంది కరువయ్యారని గ్రామస్తులు వాపోతున్నారు అసలే బతుకమ్మ దసరా పండుగ సంబరాల సమయంలో గ్రామాన్ని విడిచి బ్రతుకుతెరువు కొరకు వెళ్లిన ప్రజలు తిరిగి తమ సొంత గ్రామాలకు చేరే సమూహం గ్రామాల పరిస్థితి చూసి ఇదేం గ్రామంరా నాయనా అనే పరిస్థితి నెలకొంది గ్రామ సిబ్బందిపై బాధ్యతలు తీసుకోవాల్సిన సెక్రటరీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు బజార్లలో నీరు నిలిచి దోమలు,ఈగలు,క్రిమి కీటకాలు చేరి చాలా రోజుల నుండి దుర్వాసన విరజిల్లుతున్న పట్టించుకున్న పాపాన పోవట్లేదని గ్రామస్తులు తెలిపారు.పారిశుద్ధ్య పనులకు ఉపయోగించే ట్రాక్టర్ చెడిపోయిన సంగతి నడిపి డ్రైవర్ సంబంధిత అధికారి సెక్రెటరీకి తెలపాలి సెక్రెటరీ ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసి ట్రాక్టర్ కు కావలసిన ఫండ్స్ మంజూరు చేసుకోని గ్రామంలోని చెత్త చెదారం లేకుండా సెక్రెటరీ శ్రద్ధ తీసుకొని పనులకు ఆటంకం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంటుందని గ్రామస్తులు అన్నారు మండలంలోని 17 గ్రామపంచాయతీలో 84 మంది మల్టీపర్పస్ కార్మికులుగా పనిచేస్తున్నారు ఇష్టం గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు 9.500 ప్రభుత్వం ప్రతి వ్యక్తికి వేతనాన్ని చెల్లిస్తుంది ఇప్పుడు సకాలంలో ఇవ్వకపోవడంతో తమ కుటుంబాలను సర్దుకునేందుకు అవస్థలు పడుతున్నారు ఇప్పటికైనా వారి వేతనాన్ని సకాలంలో అందిస్తూ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామ సిబ్బంది వీధుల్లోకి రాకుంటే పంచాయతీ సెక్రెటరీ సిబ్బందిని మార్చి వెంటనే గ్రామంలోని పనులను సాఫీగా సాగేటట్టు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పసునూరు మోడల్ స్కూల్ విద్యార్థులకు వృత్తి విద్య కోర్స్ బ్యూటీ అండ్ వెల్నెస్ పై ఇంటర్న్షిప్ శిక్షణ



**నాగారం సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని పసునూరు లో గల తెలంగాణ మోడల్ స్కూల్ వృత్తివిద్య విద్యార్థులు సూర్యాపేట లో ప్రముఖ నవీన బ్యూటీ పార్లర్ లో ఇంటర్న్ షిప్ శిక్షణ పొందుతున్నారని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం 21వ తేది నుండి 30తారీకు వరకు ఉంటుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికితీస్తుందన్నారు, విద్యార్థులు పుస్తకాలపై పరిమితమే కాకుండా ఇలాంటి కార్యక్రమంలో శిక్షణ తీసుకున్నట్లయితే భవిష్యత్తులో స్వయం ఉపాధి పొందవచ్చని తెలిపారు. నవీన బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు విజయలక్ష్మి విద్యార్థులకు ఫేషియల్ గోల్డెన్ ఫేషియల్ హెయిర్ స్టైల్ డ్రెస్సింగ్ లాంటి వాటిలో శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఒకేషనల్ కోఆర్డినేటర్ కిషన్ ఒకేషనల్ ట్రైనర్ తిరుమల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ లో ఆర్డీఓ గా ఎంపికైన గిరిజన విద్యార్థి అశోక్ నాయక్

**దామరచర్ల, సెప్టెంబర్ 25,( ప్రజాజ్యోతి ):**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజక వర్గ పరిధిలోనిదామరచర్ల మండలం పార్తూనాయక్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోనీ దుబ్బతండాకు చెందిన తేజావత్ అశోక్ నాయక్ గురువారం విడుదల అయిన గ్రూప్ వన్ ఫలితాల్లో ఆర్డిఓ గా నియామకమయ్యారు.మారుమూల గిరిజన తండా కు చెందిన అశోక్ నాయక్ తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు.అశోక్ నాయక్ 1నుండి 7వ తరగతి వరకు నేతాజీ హైస్కూల్ కుంద్రపోల్ లో చదవగా 8నుండి 10వరకు గిరిజన గురుకుల పాఠశాల అవంతిపురంలో చదివారు.పాలిటెక్నిక్ కోర్సును సనా కళాశాల కోదాడలో పూర్తి చేయగా బిటెక్ ను ధృవ కళాశాల హైదరాబాద్ లో పూర్తి చేశారు.అనంతరం సివిల్స్ లక్ష్యంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజేంద్ర నగర్ లో ఏర్పాటు చేసిన కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొంది ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ లో ఎంపికయ్యారు.ఈ సందర్భంగా అశోక్ నాయక్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.



### ఆర్డిఓగా అశోక్ నాయక్ ఎంపిక పట్ల హర్షం:-

గురువారం విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాల్లో మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన తేజావత్ అశోక్ నాయక్ ఎంపికై ఆర్డిఓగా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ తెలిపారు. అట్టడుగు,బడుగు, పేద వర్గాలకు చెందిన అశోక్ నాయక్ ఉన్నత స్థాయి ఉద్యోగానికి ఎంపిక కావడం గొప్ప విషయమని చెప్పారు. ఇదే ఆదర్శంతో ప్రతి ఒక్కరు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.

# స్వగ్రామంలో దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

ఆత్మకూరు మండలం పారుపల్లిలోని ప్రతిష్టించిన దుర్గామాత ను మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ దర్శించుకున్నారు. ఈ పవిత్ర సందర్శనలో ఆయనతో పాటు మందడి రామకృష్ణ రెడ్డి, బూడిద రాములు తదితర గ్రామస్థులు కూడా పాల్గొన్నారు. గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే రాకతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో స్థానికులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు,అభిమానం వ్యక్తం చేశారు.



# మున్సిపాలిటీలో వీధి విక్రయదారులకు ఆహార శుభ్రత పై శిక్షణ



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 25,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మున్సిపల్ సమావేశ మందిరంలో గురువారం పట్టణంలోని వీధివిక్రయదారులకు ఆహార శుభ్రతపై శిక్షణ కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మెప్మా కోఆర్డినేటర్ కె శివాజీ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం స్వానిధి లోక కళ్యాణ మేళలో భాగంగా ఆహార ఉత్పత్తులు చేస్తున్న చిరు వ్యాపారాలకు ఆహార శుభ్రత మరియు ప్రమాణాల సంస్థ(ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ) ద్వారా చిరు వ్యాపారులకు ఆహార శుభ్రతపై శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమానికి మిర్యాల పట్టణంలోని వీధి వ్యాపారులు 156 మంది హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో శిక్షణ కోఆర్డినేటర్ లచ్చిరాం మెప్మా టిఎంసి బక్కయ్య కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్ ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ పిలుపు మేరకు అమ్మ పేరు మీద తులసి మొక్క నాటిన తడిసిన మల్లారెడ్డి



**ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర బిజెపి పిలుపు మేరకు జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి తన కుటుంబ సభ్యులతో ఇంటి ఆవరణలో అమ్మ పేరు మీద తులసి మొక్కను నాటారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయుల సేవా, పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రత్యేకంగా ప్రతిబింబించింది.

## సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కొలిపాక సాయిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు.



**నాగారం సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి**

తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా కొలిపాక సాయి కుమార్ నియామకం అయిన సందర్భంగా గురువారం కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలమకంటి సోమయ్య,బండగొర్ల జనార్ధన్,బోయిని లింగమల్లు, కంభంపాటి శేఖర్,మట్టిపెల్లి బిక్షం,బట్టు కోరెల్లి,బుర్ర ఎల్లాగౌడ్,చిత్తలూరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట కట్టుబడి ఉన్న ప్రజా ప్రభుత్వం వేముల వీరేశం

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):

నార్కట్ పల్లి మండల కేంద్రంలోని పెద్ద చెరువు లో గురువారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చెరువు అలుగు పోస్తూ



ఉండడంతో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ చెరువు అలుగు పోస్తుండగా బీడు భూములు సస్యశ్యామలంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గౌడ్, చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, నార్కట్పల్లి మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, నార్కెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ గౌడ్, మాజీ సర్పంచులు పుల్లెంల అచ్చాలు గౌడ్, దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓల్డ్ ఏజ్ కిట్ పంపిణీ చేసిన ఎస్సై వెంకట్ రెడ్డి





**అడ్డగూడూరుసెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి).**

అడ్డగూడూరు మండల పరిధిలో రాచకొండ కమీషనరేట్ అనుసంధాన రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో రాచకొండ సీపీ జి సుధీర్ బాబు ఆదేశాల మేరకు ఎస్సై వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు గోల్డెన్ కేర్ అనే కార్యక్రమంలో భాగంగా కేర్ ఫర్ దోస్ ఊ కేర్డ్ అస్ అనే టాగ్ లైన్ తో గురువారం రోజు మండల పరిధిలో ఉన్న కొని గ్రామాలలో పేదవారైనా సీనియర్ సిటిజన్స్ కు ఓల్డ్ ఏజ్ కిట్స్ అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొనటం జరిగింది ఇట్టి కిట్ లో అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు,అలాగే పోషకాహార తిను బండారాలు కలవు

# మసీదు అభివృద్ధికి ఎర్ర యాదగిరి చేయూత



### 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం

**నాగారం సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ప్రాంత ప్రజల మతపరమైన అవసరాలపై విశేష శ్రద్ధ చూపుతూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎర్ర యాదగిరి మరో ముందడుగు వేశారు. మసీద్ అభివృద్ధి కోసం ఆయన 50వేల రూపాయల ఆర్థిక సహాయం గురువారం అందజేశారు. ముస్లిం సోదరుల విజ్ఞప్తిని విని సానుకూలంగా స్పందించి సహాయం చేయడానికి మందుకు వచ్చారు. మసీద్ అభివృద్ధితో మరింత సౌకర్యవంతంగా ప్రార్థనలు చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నా రాజకీయ జీవితంలో ప్రజల సౌకర్యాలకు మొదట ప్రాధాన్యం అని మతం కులం వర్గం అన్న తేడా లేకుండా అందరి అభివృద్ధి కోసం కృషి చేస్తాను. ప్రత్యేక మతపరమైన ప్రార్థన స్థలాల అభివృద్ధి ద్వారా సమాజంలో ఐక్యత పెరుగుతుంది అని అన్నారు. ఈ సహాయము అందించే అవకాశం నాకు దక్కడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పానుగంటి నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ నాతి పద్మ వీరమల్లు గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రా%శీ%రెడ్డి లక్ష్మీకాంత్ శేఖర్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్లు అవిలయ్య రావుల సత్తయ్య జనార్ధన్ యాట భాస్కర్ వల్లాల రామయ్య చుక్క మల్లేష్ వెంకటయ్య సురేష్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కష్టాలు.. దళారుల దందా..!

**- తెల్లవారుజాము నుంచే సహకార సంఘాల వద్ద బారులు తీరిన రైతులు**

**- కొరతను ఆసరాగా చేసుకుని అడ్డంగా దోపిడీ**

**- రైతు ముసుగులో దళారుల వ్యాపారం**

**హాలియా,సెప్టెంబర్25(ప్రజా జ్యోతి)**

ఆరుగాలం శ్రమించి పంట పండించే రైతన్నకు ఎరువుల కొనుగోలు కష్టాలు తప్పడం లేదు. నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలలో యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. తెల్లవారుజాము నుంచే సహకార సంఘాలు ఫర్టిలైజర్స్ వద్ద బారులు తీరుతున్నా,చాలీచాలనంతా యూరియా రావడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులను ఆసరాగా చేసుకుని కొందరు దళారులు రైతుల ముసుగులో యూరియా దందాను నడుపుతున్నారు. వ్యవసాయం చేయని వ్యక్తులు యూరియా గ్యాంగ్ గా ఏర్పడి అధిక మొత్తంలో యూరియా కొనుగోలు చేసి ఒక్కో బస్తాకు రూ. 50 నుండి రూ. 100 అధికంగా తీసుకొని అమ్ముకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. నిజమైన రైతులను గుర్తించి వారికే యూరియా పంపిణీ చేయాలని, దళారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో పలు మండలాలలో యూరియా కొరత రైతన్నలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. యూరియా కోసం బారులు తీరడంతో తొక్కిసలాటలు జరిగి రైతులు అస్వస్థకు గురైన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. అలాగే రోడ్లపైకి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేసిన సంఘటనలు ఉన్నాయి. గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో రైతులు తెల్లవారుజాము నుంచే సహకార సంఘాల వద్ద క్యూ కడుతున్నారు. అయితే రైతుల కష్టాలను ఆసరాగా చేసుకుని కొందరు దళారులు యూరియా మాఫియాను నడుపుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వీరు నిజమైన రైతుల ముసుగులో యూరియాను పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి అధిక ధరలకు అమ్ముతున్నారని వాపోతున్నారు. ఇలాంటి నకిలీ రైతులను గుర్తించి నిజమైన రైతులకు యూరియా అందించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# నేర నియంత్రణ కొరకై వంద సిసి కెమెరాలు ఏర్పాటు

**ప్రజా రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ**

**సిసిటివి కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే బాలు నాయక్**

**ఒక్క సీసీ కెమెరా 100 మంది సిబ్బందితో సమానం**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**దేవరకొండ,సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**



దేవరకొండ పట్టణ ప్రజల రక్షణే పోలీస్ శాఖ ధ్యేయంగా నేర



నియంత్రణ కోరకు పట్టణ కేంద్రంలో అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు ఈ సిసిటీవీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా ఎస్పీ అన్నారు. దేవరకొండ మరియు గుర్రంపోడ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన దాదాపు 100 కెమెరాలను పోలీస్ స్టేషన్ కి కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేస్తూ ప్రారంభించి మాట్లాడుతూ.. పట్టణ కేంద్రంలో అన్ని ప్రధాన కూడలిలో, కాలనీలలో ఏర్పాటు చేసిన ఈ సిసిటీవీ కెమెరాలను పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందనీ తెలిపారు. ప్రజా రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ నేర నియంత్రణ, మెరుగైన సమాజ నిర్మాణం కొరకు సిసి కెమెరాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఒక్క సీసీ కెమెరాల 100 మంది సిబ్బందితో సమానమని,వీటిని ప్రతి ప్రాతంలో ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో దోహదపడతాయని తెలిపారు.ఈ సిసిటివి కెమెరాలు ప్రతి ఇంట్లో, కాలనిలో,వ్యాపార సముదాయాల్లో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల ఎలాంటి నేరాలు జరిగిన నేరస్థులను త్వరిత గతిన గుర్తించి పట్టుకొనుటకు, దొంగతనాలు,రోడ్డు ప్రమాదాల జరిగినప్పుడు కారకులను గుర్తించడంలో సిసిటివి కెమెరాలు ఉపయోగ పడతాయని తెలిపారు. దేవరకొండ పట్టణ కేంద్రంలోని ప్రతి కాలనిలో,వ్యాపార సముదాయాల్లో గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అప్పుడే నేరాలను నియంత్రించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా సిసిటివి కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ కి జిల్లా పోలీసు శాఖ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి,మల్లేపల్లి సీఐ నవీన్,దేవరకొండ యం.ఆర్.ఓ, ఎస్సైలు మధు, నారాయణ రెడ్డి,మౌనిక, సాకలమ్మ సిబ్బంది మరియు స్థానిక వ్యాపారులు,ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవ - 2025 ఘనంగా నిర్వహణ



**హాలియా,సెప్టెంబర్25(ప్రజా జ్యోతి)**

స్వచ్ఛతాహి సేవ -2025 కార్యక్రమాన్ని హాలియా మున్సిపాలిటీ పరిధిలో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పేరూరు రోడ్డు మైనర్ కాలువ లో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గారెడ్డి మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ జయంతి పురస్కరించుకొని హాలియా మున్సిపాలిటీలో ఏక్ దిన్ ఏక్ గంటా ఏక్ సాత్ స్వచ్ఛతా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పట్టణ అభివృద్ధి పరిశుభ్రత పచ్చదనం ప్లాస్టిక్ రహిత పట్టణం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ రవికుమార్,సానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**వలిగొండ సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి ప్రతినిధి)**



: ఈ నెల 28 నిర్వహించనున్న భగత్ సింగ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ అన్నారు. బుధవారం మండలంలోని దుప్పల్లిలో నిర్వహించిన ఏఐవైఎఫ్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 28 న నిర్వహించే భగత్ సింగ్ 118 వ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు. అనంతరం ఏఐవైఎఫ్ గ్రామ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మెట్టు లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా బాలగోని రాజు, కోశాధికారిగా అశోక్, సభ్యులుగా పృధ్వీరాజ్, కిరణ్, శంకర్, బినయ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కట్ల యాదగిరి, మారోజు నర్సింహా చారి, సుద్దాల సాయి కుమార్, కావటి సుధాకర్, రాము, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ శిల పలకాలను ధ్వంసం చేసిన వ్యక్తులను తక్షణమే రెస్ట్ చేయాలి

**మునుగోడు, సెప్టెంబర్, 25(, ప్రజా జ్యోతి)**

మునుగోడుమండల కేంద్రంలోని కొరటికల్



గ్రామంలో బీ ఆర్ఎస్ పార్టీ హయాంలో సీసీ రోడ్ల నిర్మాణానికి పూర్తిచేసి మునుగోడు అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన శిలాఫలకాలను గుర్తుతెలియని వ్యక్తులు కక్ష పూర్తిగా కావాలనే శిలాఫలకాలను ధ్వంసం చేయడం జరిగింది ఈరోజు మునుగోడు ఎస్సై ఇరిగి రవి ఇట్టి విషయంపై తగిన విచారణ జరిపించి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మునుగోడు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం మరియు గ్రామ శాఖ అధ్యక్షుడు అయితే గొని శేఖర్ ,ఉపసర్పంచ్ ఎల్లంకి యాదగిరి , మాజీ ఎంపిటిసి సీనియర్ నాయకులు పొలగోని సైదులు ,గౌడ్ మారగోని శ్రీశైలం మరియు తదితరులు పాల్గొన్నారు

## నూతన మద్యం దుకాణాల నోటిఫికేషన్ రిజర్వేషన్ల కేటాయింపు

**భువనగిరి సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

2025%-%27 అనుమతి కాలానికి సంబంధించిన కొత్త ఏ4 రీటైల్ మద్యం దుకాణాల కేటాయింపు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఏ4 రీటైల్ మద్యం దుకాణాల కేటాయింపునకు గాను లాటరీ డ్రా జిల్లా కలెక్టర్ గారి సమక్షంలో ఈ రోజు నిర్వహించబడింది. కేటాయింపు వివరాలు (మొత్తం 82 దుకాణాలు):ఓపెన్ కేటగిరీకి: 53,గౌడ కులస్తులకు: 21,షెడ్యూల్డ్ కులాలకు: 7,షెడ్యూల్డ్ తెగలకు: 1 ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి, అలాగే జిల్లా ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు. పారదర్శకత కోసం మొత్తం ప్రక్రియ వీడియో రికార్డు చేయబడింది.



## ఎమ్మెల్యే ను కలిసి ధన్యవాదాలు తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు పీపి బోల్లేపల్లి కుమార్

**భువనగిరి,సెప్టెంబర్ 26**

(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు,ప్రభుత్వ ప్రత్యేక న్యాయ వాదిగా నా నియామ కానికి, సహకరించిన,స్థానిక ఎమ్మెల్యే కుంభం,అనిల్ కుమార్ రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన నివాసం లో కలిసి పూల బొకే అందజేసి ప్రత్యేక ధన్యవా దములు.తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా,కోర్టు ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది డా,బొల్లెపల్లి కుమార్,ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం న్యాయ శాఖ ద్వారా ఇచ్చిన పదవిని ప్రజలకు,సంబంధిం చిన సమస్యలపైన,చట్ట పరంగా కోర్టులో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూనే ప్రభు త్వానికి,ప్రజలకు వారధిగా,సారధిగా పనిచేయాలని సూచించారని తెలిపారు.



# నూతన వైన్ షాప్ ల రిజర్వేషన్ల కేటాయింపులు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

:గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని తన ఛాంబర్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025–27 సంవత్సరానికి సంబంధించి వైన్ షాప్ ల నోటిఫికేషన్ రిజర్వేషన్ కేటాయింపులు పారదర్శకంగా కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లాలో ఉన్న (93) వైన్ షాప్ లకు సంబందించిన రిజర్వేషన్ కేటాయింపుల కై శుక్రవారం జారీ చేయనున్న నోటిఫికేషన్ విషయమై జిల్లా అదనపు కలెక్టర్ కే.సీతారామారావు,జిల్లా అబ్కారీ అధికారి లక్ష్మా నాయక్,ఎస్ టి వెల్ఫేర్ అధికారి శంకర్,ఎస్ సి వెల్ఫేర్ అధికారి దయానంద రాణి,బి సి వెల్ఫేర్ అధికారి నరసింహారావు లతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్ టి లకు (3 షాపులు),ఎస్ సి లకు (10 షాపులు),గౌడ్స్ కు (27 షాపులు) తక్కిన 53 షాపులు ఓపెన్ ఫర్ ఆల్ కేటగిరి కి కేటాయించినట్లు తెలిపారు.93 నెంబర్లు బాక్స్ లో వేసి లాటరీ పద్దతిలో కేటాయించడం జరిగిందని,ఎస్ టి లకు షాపు నెంబర్లు




34,85,02, కేటాయించటం జరిగిందని,ఎస్ సి లకు షాప్ నెంబర్లు 72,10,39,61,16,50,73,28,22, 81 లు కేటాయించటం జరిగిందని,గౌడ వర్గానికి 80,24,57,52,23,41,47,19,76,04,51,18,25,77,26,89,08,44,36,07,88,49,06,60,32,43,40 షాపుల నెంబర్లు లాటరీ పద్దతిలో కేటాయించినట్లు తెలిపారు.షాపుల కేటాయింపు ప్రక్రియమొత్తం వీడియో రికార్డింగ్ ద్వారా పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లో అబ్కారీ సి ఐ లు మల్లయ్య,నాగార్జున రెడ్డి,శంకర్,రజిత,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దక్కన్ సిమెంట్ లో కార్మికుడి మృతికి పరిహారం చెల్లించాలి

**సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక డిమాండ్**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):**

ఆర్టికల్ 19(డి)ప్రకారం భారత దేశంలో ఎక్కడికైనా వెళ్లే హక్కు,ఆర్టికల్ 19(ఇ) ప్రకారం ఎక్కడైనా నివసించే హక్కు,ఆర్టికల్ 19(జి) ప్రకారం ఇష్టం వచ్చిన వృత్తిని,వ్యాపారాన్ని ఎక్కడైనా చేపట్టే హక్కును భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించినది అని దాని వెలుగులోనే ఉత్తరప్రదేశ్ నుండి పాలకీడులోని దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ లో పని చేయడానికి వలస కార్మికులు వచ్చారు.వారికి కనీస కార్మిక హక్కులు కల్పించకుండా పని చేపించుకోవడమే కాకుండా ఒక కార్మికుడు చనిపోతే మానవీయ కోణంలో పరిహారం చెల్లించకుండా ఉండడం సరికాదు అని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్ భద్రయ్య అన్నారు.టి పి టి ఎఫ్ జిల్లా కార్యాలయం లో వేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో




ఆయన మాట్లాడుతూ తోటి కార్మికుడి మృతికి నష్ట పరిహారం చెల్లించకపోవడంతో ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కులో భాగంగా ఉన్న రైట్ టూ ప్రొటెస్ట్ ప్రకారం ధర్నా చేస్తే పోలీసులు నిర్బంధం ప్రయోగించడం,నిర్బంధం పై తిరుగుబాటు చేస్తే కేసులు పెట్టి వేదించడం కాకుండా పోలీసులు పరిహారం ఇప్పించడానికి కృషి చేయాలి అని ఆయన అన్నారు.కాబట్టి మృతి చెందిన కార్మికుడికి పోలీసులు వెంటనే పరిహారం చెల్లించేలా యాజమాన్యం పై ఒత్తిడి తేవాలి.తోటి కార్మికుడికి పరిహారం ఇప్పించాలనే బలమైన వాంఛతో ఆకస్మికంగా చేసిన తిరుగుబాటును ఉద్దేశ్యపూర్వకంగా చేసిన దానిగా భావించకుండా కేసుల నుండి వారిని మినహాయించాలి అని డిమాండ్ చేశారు.సూర్యాపేట జిల్లా మంత్రి ఈ సమస్యను మానవీయ కోణంలో పరిష్కరించడానికి ప్రయత్నించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వేదిక కో కన్వీనర్ లు రేపాక లింగయ్య,షేక్ సుభాని,టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి వీరన్న,డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె యోగానంద్,డిటిఎఫ్ నాయకులు షేక్ ఉమర్,కార్మిక,రైతు సంఘాల నాయకులు అబ్దుల్ కరీం,మందడి వేంకటరెడ్డి,నర్సింహారావ్,నారబోయిన వెంకట్ యాదవ్ పాల్గొన్నారు.

# డీఎస్పీగా రవికుమార్ ఎంపిక

**నాగారం సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి.**



ఇటీవల తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాలలో సూర్యాపేట జిల్లా నాగారం మండల ఫణిగిరి గ్రామానికి చెందిన పి .రవికుమార్ డీఎస్పీగా ఎన్నిక కాక నిరుపేద కుటుంబ లో జన్మించి పోలీసు ఉద్యోగం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, పలువురు గ్రామస్తులు ,స్నేహితుల బృందం హర్షం వ్యక్తం చేశారు. శుభాకాంక్షలు తెలిపారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి - శ్రీధర్ రెడ్డి

**చింతలపాలెం సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

: రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి అధిక దిగుబడి అందించడమే లక్ష్యమని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ రెడ్డి అన్నారు. చింతలపాలెం మండలంలోని దొండపాడు గ్రామ రైతు పొలాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత జులైలో మండలంలోని 30 మంది రైతులకు విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బీపీటీ 5204, ఏంజిజి 385 పెసర విత్తనాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. ఆ విత్తనాలను ఉపయోగించి సాగు చేస్తున్న రైతుల పంటలు ఎలా ఉన్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించామని, పంట ఎదుగుదల, పిలక శాతం, పురుగులు, తెగుళ్లకు ప్రతిఘటన వంటి అంశాలను సమీక్షించి రైతులకు తగిన సూచనలు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శశాంక్, విస్తరణ అధికారి దుర్గ భవాని, రైతులు పుల్లరెడ్డి, కందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# మునుగోడు తాసిల్దార్ కార్యాలని ఆకస్మిక తనిఖీ

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

**మునుగోడు, సెప్టెంబర్, 25, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ



పనులను తక్షణమే మొదలుపెట్టాలని ఈ డబ్ల్యు ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు భూ భారతి దరఖాస్తులు, భూములకు సంబంధించిన సమస్యలు, దరఖాస్తుల పరిష్కారం, తదితర వివరాలను తహసిల్దార్ నరేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే రైతులు, ప్రజల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అదేవిధంగా ప్రజావాణి ఫిర్యాదులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచి ంచారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కానందున అక్కడినుండే ఈ డబ్ల్యూ ఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే పాఠశాల నిర్మాణ పనులను మొదలు పెట్టాలని ఆదేశి ంచారు. స్థలానికి సంబంధించిన అడ్వాన్స్ పొజిషన్ వివరాలను జిల్లా కలెక్టర్ చండూర్ ఆర్డీవో శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్ర మానికి చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మరియు మునుగోడు తహసి ల్దార్ నరేష్, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## రెవెన్యూ సదస్సు దరఖాస్తులను పరిష్కరించాలి

**– రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)

మండలంలోని భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం రోజున భూదాన్ పోచంపల్లి మండలంలోని తహశీల్దార్ కార్యాలయమును రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. అలాగే 22ఎ రిజిస్టర్ మరియు యస్ఐఆర్ ఓటర్ మాపింగ్ వంటి వాటిని పరిశీలించి, కార్యాలయ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# పోలీసు కాప్స్ ఫిట్ నెస్ కేంద్రం,సబ్సిడరీ పోలీస్ క్యాంటీన్ ప్రారంభం.

## రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):**

నేరాల నియంత్రణ,సుపరిపాలనకై సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ పై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీసు కాప్స్ ఫిట్ నెస్ కేంద్రాన్ని,సబ్సిడరీ పోలీస్ క్యాంటీన్ ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో 24 గంటలు పని చేసే పోలీస్ సిబ్బంది సంక్షేమం ప్రభుత్వంపై ఉందని అన్నారు.ఇందులో భాగంగానే ప్రతినెల పోలీసులకు సరుకుల కొనుగోలులో ఆదా చేసేందుకుగాను సబ్సిడీ క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అలాగే ప్రతి పోలీసు తప్పనిసరిగా ఫిట్ నెస్ ని రక్షించుకోవాలన్నారు.పోలీస్ క్యాంటీన్ వల్ల జిల్లాలో సుమారు 1500 మంది పోలీస్ సిబ్బందికి మేలు కలుగుతుందన్నారు.తెలంగాణ పోలీస్ దేశానికి ఆదర్శం అని అలాంటి పోలీసుల గౌరవాన్ని కాపాడేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు.సూర్యాపేట జిల్లాలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా భరోసాను మరింత ముందుకు తీసుకెళ్లాలని శాంతిభద్రతల పరిరక్షణలో కచ్చితంగా వ్యవహరించాలని ముఖ్యంగా మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మహిళల పట్ల అసభ్యకరంగా అనుచితంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,గంజాయి నిర్మూలనకు కళాశాలలో అవగాహన కార్యక్రమాలను కల్పించాలని విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని నకిలీ విత్తనాల పట్ల చౌకధర దుకాణాల ద్వారా సరఫరా చేసే బియ్యం అక్రమ రవాణా కాకుండా చెక్ పోస్ట్ లను పటిష్టం చేయడమే కాకుండా పోలీసులు గట్టి నిఘా ఉంచాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీస్ పరియడ్ గ్రౌండ్ నిర్మాణానికి గాను ప్రభుత్వం ద్వారా 30 లక్షలు రూపాయలు నిధులను మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో పోలీస్ ప్రజా భరోసా ద్వారా మారుమూల గ్రామాల ప్రాంతాలకు వెళ్లి ప్రజల వద్దకు వెళ్లి ప్రజలకు శాంతిభద్రతలు అందిస్తున్నామని రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా 2025 సంవత్సరంలో తగ్గించామని గంజాను అరికట్టడంలో భాగంగా 110 కిలోల గంజా ను స్వాధీనం చేసుకున్నామని సైబర్ నేరాల నియంత్రణ తగ్గిస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్,అదనపు ఎస్పి,డీఎస్పీలు పోలీస్ సిబ్బంది,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# దామరచర్ల లో ఆది కర్మయోగి అభియాన్ గ్రామస్థాయి మాస్టర్ శిక్షణ కార్యక్రమం

**దామరచర్ల, సెప్టెంబర్ 25,( ప్రజాజ్యోతి ):**

దామరచర్ల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆది కర్మ యోగి అభియాన్ కార్యక్రమాన్ని మండల పంచాయతీ అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తం గా 20 లక్షల మంది గిరిజనయువతను నాయకత్వ లక్షణాలు పెంపొందించే కార్యక్రమం ఆది కర్మయోగి అభియాన్ అని అన్నారు. అందులో భాగంగా దామరచర్ల మండలంలో 19 గిరిజన తండాలను ఎంపిక చేయడం జరిగిందని, అట్టి గ్రామాలకు గ్రామస్థాయి మాస్టారు ట్రైనర్స్ గా ఎంపిక చేయబడిన పంచాయతీ సెక్రటరీలు ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లకు ఎంపీడీవో ఆఫీస్ మీటింగ్ నందు శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల పంచాయతీ అధికారి మాట్లాడుతూ ఆది కర్మయోగి అభియాన్ మారుమూల గిరిజన ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధికి, నాయకత్వ వికాసానికి, ప్రజల్లో ప్రభుత్వ సేవలపై నమ్మకాన్ని పెంచడానికి కీలకంగా నిలుస్తుందని, దేశ స్థాయిలో ఇదే అతిపెద్ద గిరిజన నాయకత్వ అభియాన్‌గా గుర్తింపు పొందిన కార్యక్రమన్నారు. 20 లక్షల గిరిజన మార్పు నాయకులను తీర్చిదిద్దడంలో విశేషమైన మైలురాయిగానిలుస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపివో నాగేశ్వరరావు, వసతి గృహ సంక్షేమ అధికారి తోట నరేష్, మరియు బ్లాక్ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ పాల్గొనడం జరిగింది.




# ముక్తాపూర్ పాఠశాల ఉపాధ్యాయుడికి జాతీయ అవార్డు




**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీలోని ముక్తాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న రేవణపల్లి గ్రామానికి చెందిన ఎస్.జి. టి ఉపాధ్యాయులు మైసగౌని కృష్ణకు శారద ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించే నేషనల్ ఎస్సెలెన్సు అవార్డును గురువారం రోజున హైదరాబాద్ లోని భాస్కర ఆడిటోరియం, బిర్లా ప్లానిటోరియంలో అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయులు పంతులు మధుబాబు మాట్లాడుతూ ఈ అవార్డు రావడం గ్రామానికి గర్వకారణం అని హర్షం వ్యక్తం చేశారు. అలాగే సంస్థ చైర్మన్ మనోహర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాధ్యత కుటుంబానికి ఆర్థిక సహాయం

**మునుగోడు, సెప్టెంబర్ ,25, (ప్రజా జ్యోతి)**

మునుగోడుమండల కేంద్రంలోనికొరటికల్ గ్రామ చెందిన జోలం వారి గూడ చెందిన దేవుని శివసత్తు జోలం మల్లమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం వారి పార్థివ దేహానికి పూలమాలవేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి బాధ్యత కుటుంబానికి10,000 ఆర్థిక సహాయం అందజేశాడు అనంతరం మాట్లాడుతూ బాధిత కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలనిఆ కుటుంబసభ్యులకు బి ఆర్ ఎస్ పార్టీ తరఫునుండి సహాయ సహకారాలు అందే విధంగా చూస్తాను హామీ చారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మందుల సాయిలు ,బేరి గురుపాదం ,ఐతరాజు పర్వతం, గ్రామ శాఖ అధ్యక్షుడు అయిత గోని శేఖర్, కంబల్ల శేఖర్ దండు ,యాదయ్య,చిరుగామల్ల అంజయ్య చిరుగామల్ల యాదయ్య శ్రీశైలం రవి హరిబాబు తదితరులు పాల్గొన్నారు





# ప్రగతి పథంలో పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు

## బ్యాంక్ త్వరలో 22 శాఖలకు విస్తరణ
## జాతీయ స్థాయిలో అవార్డులు గెలుచుకోవడం బ్యాంకు అభివృద్ధికి నిదర్శనం
## – బ్యాంక్ చైర్మన్ తడక రమేష్




భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)

పోచంపల్లి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 51వ సర్వసభ్య సమావేశము బ్యాంకు నూతన భవములోని కొంగరి భాస్కర్ ఆడిటోరియంలో గురువారం రోజున బ్యాంకు చైర్మన్ తడక రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ బ్యాంకు ప్రగతి పథంలో దూసుకెళ్తుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతము 15 శాఖలతో ఉన్న బ్యాంకు అతి తొందరలో 22 శాఖలకు విస్తరించనున్నదని తెలియజేశారు. బ్యాంకు ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో అవార్డులు గెలుచుకోవడం బ్యాంకు అభివృద్ధికి నిదర్శనం అని తెలియజేసినారు. అలాగే సీఈఓ సీత శ్రీనివాస్ మాట్లాడుతూ 31-03-2025 నాటికి బ్యాంక్ సేకరించిన డిపాజిట్లు 236.54 కోట్లు, మంజూరీ చేసిన ఋణాలు 167.98 కోట్లు కలవని తేది 31.08:2025 నాటికి డిపాజిట్లు 257.07 కోట్లు, ఋణాలు 202.62 కొట్లకు చేరినవని తెలియజేసినారు . బ్యాంకింగ్ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగునంగా సిబ్బందిలోని నైపుణ్యాన్ని పెంచుటకు నిరంతరం శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తూ సిబ్బందిని నిష్ణాతులుగా తీరిదిద్దుటకు నిరంతరం ప్రయత్నాలు సాగిస్తున్నామని తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో ప్రమాదవశాత్తు మరణించిన ఖాతాదారుల వారసులకు న్యూ ఇండియా అస్యూరెన్స్ సౌజన్యంతో అందిస్తున్న జి. జె.పి.ఏ పాలసీ క్లెయిమ్ ల మొత్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్ రెడ్డి, బడుగు దానయ్య ప్రమోటర్, మాజీ చైర్మన్ కర్నాటి పాండు, కస్తూరి సుదర్శన్, సిద్దగోని రంగయ్య గౌడ్, భోగ సిద్దిరాములు, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఏలె హరిశంకర్, సూరెపల్లి రమేశ్, రాపోడు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్లస్వామి, బిట్టు భాస్కర్, మక్తాల నర్సింహ, కొల్లి రామగోపాలరావు, ఖాతాదారులు, వాటాదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైనేజీల సమస్యలు పరిష్కరించాలని "సీపీఎం పాదయాత్ర"

ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం – సీపీఎం




భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)

మండలంలోని కనుముక్కుల– భీమనపల్లి గ్రామాల మధ్యన డ్రైనేజీ సమస్యలని వెంటనే పరిష్కరించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరిడెంట్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డ్రైనేజీ నీళ్లను రోడ్డుమీదికి రాకుండా ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని గతంలో అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోయిందని డ్రైనేజీ సమస్య పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డ్రైనేజీ సమస్య పరిష్కరించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య, నాయకులు కలుకూరి భిక్షపతి, కోట జనార్దన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జంగారెడ్డి, పాండు రంగారెడ్డి, మేకల నరసింహ, భూపాల్ రెడ్డి, సామా నర్సిరెడ్డి, పాపి రెడ్డి నిర్మల, సుకునమ్మ, సుజాత, చుక్క రజినీకాంత్, హర్షవర్ధన్ రెడ్డి, నూకల భిక్షం పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

## శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
## రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ముఖ్య నాయకుల సమావేశం

మునుగోడు, సెప్టెంబర్, 25, (ప్రజా జ్యోతి)



మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోస్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే నిర్వహించేందుకు సన్నాహాలు ఉపదుకున్న నేపథ్యంలో రిజర్వేషన్ల ఖరారు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన ప్రక్రియ అందుబాటులో వున్న నాయకులతో సమావేశం నిర్వహించారు అనంతరం మాట్లాడుతూప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజలకు చేరువైన సన్నబియ్యం పంపిణీ, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇల్లుల మంజూరు లాంటి పథకాల గురించి ప్రజల్లోకి పాజిటివ్ గా తీసుకెళ్లాలని సూచించారు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నప్పటికి కొన్ని పూర్తిగా నెరవేర్చకపోవడానికి ఉన్న ఇబ్బందులను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలనిఓ వైపు ఛిద్రం చేసిన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూనే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని, మరో వైపు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి పనులు చేస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు గత పాలకులు చేసిన అప్పులు కి ఇబ్బంది పడుతున్నామని, ప్రాజెక్టుల పేరు మీద చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే వ్యవస్థను గాడిలో పెడుతున్న తీరును కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లుల మంజూరు లో నెలకొన్న ఇబ్బందులు అధిగమించడానికి నిబంధనల సడలింపు పై ప్రభుత్వం తో మాట్లాడి నిజమైన నిరుపేద అర్హులకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కాలం చెల్లిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నాగారం సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి.

రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చెల్లని చెక్కులను పంపిణీ చేసి లబ్ధిదారులను ఆందోళనకు గురిచేసిన ఘటన సూర్యాపేట జిల్లా నాగారం మండలంలో చోటు చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేదల ఆడబిడ్డల పెళ్లిల కోసం ప్రవేశపెట్టిన బృహత్తర పథకం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం నవ్వుల పాలయ్యింది. నాగారం మండలం నాగారం బంగ్లా గ్రామంలో ఎం ఆర్ సి బిల్డింగ్ లోని రెవిన్యూ అధికారులు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు సమక్షంలో స్థానిక మండల విద్యా వనరుల అధికారుల భవనం యందు గురువారం కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగారం మండలానికి మంజూరైన 36, చెక్కులు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పంపిణీ చేశారు.కార్యక్రమం అనంతరం చెక్కులు మంజూరైన మహిళలు ఆనందంతో చెక్కును బ్యాంకు కు తీసుకువెళ్లి తమ ఖాతాలో జమ చేయుచున్న సమయంలో చెక్కుపై ఉన్న తేదీ 13/06/2025 చూసి ఈ చెక్కులు చెల్లుబాటు కావు అని బ్యాంక్ అధికారులు చెప్పడంతో ఆ మహిళల ఆశలు నిరాశయ్యాయి.అప్పటికే మూడు నెలల గడువు ముగిసింది అధికారులు నిర్లక్ష్యంగా పని చేస్తున్నరు అనే దానికి ఇదే నిదర్శనం

# ఘనంగా లోటస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

## మా హాస్పటల్లో అన్ని రకాల వైద్య నిపుణులు కలరు
## డాక్టర్ సునీల్ కుమార్

నల్గొండ సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి)

నల్గొండ పట్టణం బొట్టుగూడ నటరాజ్ థియేటర్ ఎదురుగా గురువారం డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ మనోజ్ రెడ్డి, లు ప్రారంభించి మాట్లాడారు.. ఈ యొక్క హాస్పటల్లో వివిధ రకాల వైద్య నిపుణులు కలరు డాక్టర్ సౌజన్య దంతాల వైద్య నిపుణులు, డాక్టర్ మనోజ్ రెడ్డి చిన్నపిల్లల వైద్యనిపుణులు, డాక్టర్ సునీల్ కుమార్ జనరల్ ఫిజిషియన్, సంధ్య చిగుళ్ళు మరి దంత సమస్యల వైద్య నిపుణులు ఈ యొక్క హాస్పటల్లో మౌలిక వసతులు అత్యధిక టెక్నాలజీతో శస్త్ర చికిత్సలు చేయబడునని డాక్టర్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వెంకన్న గోవర్ధన్, హరి, శరత్ బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# మతిభ్రమించిన కేటీఆర్ ను.. ఎర్రగడ్డ కు పంపాలి...!

## పదేళ్లు రజాకార్లను తలపించేలా పాలన చేసింది బిఆర్ఎస్సే

## చిల్లరి గోలను యూరియాకు లింకు పెట్టి తప్పుడు ప్రచారం

## -ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 25,(ప్రజాజ్యోతి):**

పదేళ్లు అధికారాన్ని అడ్డం పెట్టుకుని చేసిన అవినీతి బయటపడుతుందన్న అక్కసుతో కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని, ట్రీట్మెంట్ కోసం ఎర్రగడ్డ పంపాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ భవన్ లో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, ఘర్షణ బాధితురాలు ధనావత్ అమ్ములు,పార్టీ నాయకులతో కలసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రజా పాలనలో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దూసుకుపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని ఓర్చుకోలేక అభివృద్ధిని ప్రభుత్వంపై బురద చల్లేందుకు బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారనిమండిపడ్డారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి బిఆర్ఎస్ అధినాయకుల అవినీతి బాగోతాన్ని సాక్షాత్తు కేటీఆర్ సోదరి కవిత బయట పెట్టడంతో దిక్కు తోచని స్థితిలో కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని, ఆయనకి ఎర్రగడ్డలో ట్రీట్మెంట్అవసరమన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో కొత్తపేటతండా బెల్ట్ షాపు వద్ద జరిగిన ఘర్షణ ను యూరియా కోసం జరిగిన గొడవగా బిఆర్ఎస్ తప్పుగా చిత్రీకరిస్తుందన్నారు. వాస్తవాలు తెలియకుండా కేటీఆర్,జగదీష్ రెడ్డి అబద్దాలను ప్రచారం చేస్తున్నారన్నారు.యువకుల ఘర్షణ విషయంలో పోలీసులు చట్టబద్ధంగానే వ్యవహరించినప్పటికీ రాజకీయ లబ్ధి కోసం పోలీసుల పైనా బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత పదేళ్లుగా రజాకార్లను తలపించేలా తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన చేసింది బిఆర్ఎస్ పార్టీ వారేనని అన్నారు. అన్నదమ్ముల్లాగా ఉన్న గిరిజనుల మధ్య చిచ్చుపెట్టేందుకు బిఆర్ఎస్ కుట్ర చేస్తుంద న్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ జిల్లాలో బిఆర్ఎస్, బిజెపిలు చిల్లర రాజకీయాలకు తెర లేపుతున్నాయన్నారు. అసలు యూరియా కొరత ఎవరి వల్ల ఏర్పడిందో తెలుసుకోలేని స్థితిలో బిజెపి, బిఆర్ఎస్ నాయకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లపాటు అవినీతికి అక్రమాలకు పాల్పడిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులకు చంచల్ గూడ లో, జిల్లా నియోజకవర్గ నాయకులకు జైల్లలో ఇందిరమ్మ ఇల్లులు ఏర్పాటు చేస్తామని ఏద్దేవా చేశారు . ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు గిరిజనుల మధ్య చిచ్చు పెట్టొద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణు గోపాల్ రెడ్డి,గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకోప్పుల సైదులు, ధనావత్ సిద్దు నాయక్, ధీరావత్ రవితేజ, మాజీ ఎంపిటిసి బాలు, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, మాలికాంత రెడ్డి,గాజుల శ్రీనివాస్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వెలిమినేడు లో ఉచిత కంటి వైద్య శిబిరం



**చిట్యాల సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

: నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో చిట్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ క్లబ్ వారి కంటి ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంను ప్రారంభించిన సిఐ కె నాగరాజు, ఎస్ఐ రవికుమార్ ప్రారంభించి పాల్గొని మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు ఇలాంటి ఉచిత సేవ ఏర్పాట్లు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని ఇలానే మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విజన్ టెక్నిషియాన్ దేవులపల్లి ఫణికుమార్, క్యాంప్ ఆర్గనైజర్ బాణాల వీరేందర్ చారి ల నేతృత్వంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జనగాం రవీందర్, ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహా, ట్రెజరర్ కొల్లోజు శ్రీకాంత్, లయన్స్ బాద్యులు పాటి మాధవరెడ్డి, పొన్నం లక్ష్మయ్య, పంతంగి కరుణాకర్, కంభంపాటి సతీష్, బాలగోని రాజు, మహంకాళి మచ్చేందర్, సెక్రటరీ లింగస్వామి గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు:

**చండూరు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

జనసంఘ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ క్రమశిక్షణ సమయపాలన కలిగిన నేతగా పార్టీ అభివృద్ధి కోసం పటిష్టమైన పునాదులు వేశారని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఏకాత్మమాతవతా వాదంతోనే మానవజన్మ పరిపూర్ణమవుతుందని, చిట్టచివరి పంక్తిలో కూర్చున్న చివరి వ్యక్తికి కూడా ఫలితాలు అందించినప్పుడే దేశం పురోగతి సాధించినట్లన్న దీన్ దయాళ్ జీ మాటలు స్ఫూర్తి దాయకమన్నారు. అంత్యోదయ స్ఫూర్తితో దీన్ దయాళ్ జీ ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిఎస్టీ తగ్గింపు చేసి దేశ పౌరుల సంక్షేమానికి పాటుపడుతున్న భారత ప్రధాని నరేంద్ర మోదీజీ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. సేవాపక్షంలో భాగంగా స్థానిక బస్టాండ్ సమీపంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, కళ్ళెం సురేందర్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, ఉపాధ్యక్షులు చెనగాని శేఖర్, పులకరం నాగరాజు, పల్లెగోని చంద్రమౌళి, కోశాధికారి మంచుకొండ సాగర్, బూత్ అధ్యక్షులు తోకల రవీందర్, దోటి కిరణ్, గన్నవరం నాగరాజు, పున్న అరుణోదయ, కారింగు శంకరయ్య, కారింగు రాజు పాల్గొన్నారు.



# తాశీల్దార్ కార్యాలయానికి ఇన్వెర్టర్ బహుకరించిన గజ్వేల్లి వెంకటేశ్వరావు

**పాలకవీడు, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):**

పాలకీడు మండల తహసీల్దార్ కార్యాలయానికి , 30 వేల రూపాయల విలువ చేసే విద్యుత్ ఇన్వెటర్ ను, పాలకవీడు మండలం బొత్తల పాలెం గ్రామానికి చెందిన గజ్వేల్లి వెంకటేశ్వరరావు డొనేట్ చేశారు. స్వర్గీయ తన తల్లిదండ్రులు గజ్వేల్లి సైదయ్య, మట్టమ్మ ల జ్ఞాపకార్థం ఈ పరికరాన్ని అందించినట్లు తెలిపారు. తమ కార్యాలయ అవసరాన్ని గుర్తించి ఇన్వర్టర్ ను అందజేసిన దాతను తహసిల్దార్ కమలాకర్ తమ కార్యాలయాల సిబ్బంది సమక్షంలో స్వీకరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, కార్యాలయ సిబ్బంది, సిపిఎం మండల కార్యదర్శి అనంత ప్రకాష్, సుజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నవభారత్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.



**పాలకవీడు, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):**

పాలకీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామం నవ భారత్ యూత్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల బతుకమ్మ సంభరాలలో భాగంగా 5 వ రోజు అట్ల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.తీరొక్క పూలనీ తెంచుకొని వచ్చి బతుకమ్మని పేర్చి మహిళలందరూ కలిసి గౌరమ్మని పూజించి, పేర్చుకొని వచ్చిన బతుకమ్మని దుర్గమ్మ అమ్మవారి దగ్గర ఉంచి ఆడిపాడారు. పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని వారు తెలిపారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి



**దామరచర్ల,సెప్టెంబర్ 25,( ప్రజాజ్యోతి ):**

దామరచర్ల మండలం కేంద్రంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా గురువారం బిజెపి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం బిజెపి ఆధ్వర్యంలో చేపట్టారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ సాదినేని శ్రీనివాస్, రాష్ట్ర కిసాన్ మోర్చా కోశాధికారి హనుమంత్ రెడ్డి,అశోక్ రెడ్డి,జిల్లా నాయకులు జానకిరామ్ రెడ్డి హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఈగ సైదారావు,మండల పార్టీ అధ్యక్షుడు మేశ్య నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు సజ్జల నాగిరెడ్డి,మండల ఉపాధ్యక్షులు వెంపటి రాజేష్,మండల నాయకులు అనిపిరెడ్డి నాగిరెడ్డి, కృష్ణంరాజు, గొంగటి నరసింహారెడ్డి, పడిగపాటి సైదిరెడ్డి మండల కార్యదర్శి బూసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కస్తాల పేదల భూములపై తాసిల్దార్ కు ఆదేశాలు జారీ చేసిన ఆర్డీవో వి. శ్రీదేవి

**చండూరు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**



నల్గొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 595 లో 1992 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం వారు భూమిని కొనుగోలు చేసి నిరుపేదలకు బి/668/84 ప్రొసీడింగ్ ద్వారా సుమారు 155 మంది నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క భూమిలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారుదారులు క్రయవిక్రయాలు చేస్తున్నారని రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ కట్ట బిక్షం చండూరు ఆర్డీవో వి.శ్రీదేవి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై స్పందించిన ఆర్డీవో చండూరు తాసిల్దార్ కు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇట్టి భూములపై ఏడు రోజుల్లో సమగ్ర విచారణ చేయాలని ఆదేశించడం అయినది.

### గీత కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక

హాలియా,సెప్టెంబర్25(ప్రజా జ్యోతి) అనుముల మండల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు కార్యదర్శులను ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం హాలియా పట్టణంలోని ఉద్యోగ విశ్రాంతి భవనంలో నిర్వహించిన మండల మూడవ మహాసభలో అనుముల మండల అధ్యక్షుడిగా నర్సింగ్ సైదులు కార్యదర్శి గా కాట్నం పరమేష్ ఉపాధ్యక్షుడిగా కాసాని సత్తయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు మరో 15 మంది ని మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులైన గీతా కార్మికులకు సేఫ్టీ కిట్లు



ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కల్లుగీత కార్మికుల సమస్యలను తీర్చేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగోని సీతారాములు,వేములకొండ పుల్లయ్య,బొడ్డు లక్ష్మి,సిఐటియు కార్యదర్శి అవుతా సైదులు హాజరయ్యారు.

# ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

## శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ముత్యాలమ్మ గూడెం ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి వేడుకలు

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య







**చిట్యాల సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో శ్రీశ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ముత్యాలమ్మ గూడెం కాలనీ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మ వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొబ్బలి పాండురెడ్డి విమలమ్మ, బొబ్బలి శివశంకర్ రెడ్డి శ్వేత ల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ చిట్యాల ప్రజలందరూ కనకదుర్గమ్మ ఆశీస్సులతో సుభిక్షంగా, క్షేమంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తీగల శివ, బెల్లం నవీన్ కుమార్, కంభంపాటి సతీష్, ఐలాపురం నరేష్, బోయ సురేష్, గందూరి రామకృష్ణ, చింతపల్లి ప్రవీణ్, సాయినోజు శివ, సిలువేరు రిశ్వంత్, గందూరి భాను కృష్ణ, బొడ్డుపల్లి ఉపేందర్, గూడా అఖిల్, గూడ సాయికిరణ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మెండే సైదులు, నాయకులు జిట్టా బొందయ్య, ఆగు అశోక్, బొలుగురి సైదులు, కందాటి రమేష్ రెడ్డి,ఆవుల ఆనంద్, చేపూరి సత్తిరెడ్డి,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పోచంపల్లి అభివృద్ధికి నిరంతరం కృషి

## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే హెచ్ఎండీఏ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన పీఏసీఎస్ వద్ద షెడ్డులు ప్రారంభం ఎమ్మెల్యే మున్సిపల్ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

అన్ని రంగాల్లో పోచంపల్లి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్ పూర్, మెహర్ నగర్, గౌస్కొండ, రామలింగంపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ వద్ద కొనుగోలు కేంద్రం వద్ద నిర్మించిన షెడ్డులను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అలాగే హెచ్ఎండీఏ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణ కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం మున్సిపల్ అభివృద్ధిపై అధికారులతో మంచి నీటి సరఫరా, స్మశాన వాటికలు, బండ్ డెవలప్మెంట్, పార్కుల అభివృధికి సమీక్షించారు. మంచినీటి నిర్వహణకు సంబంధించి కృష్ణా, గోదావరి జలాలు జనాభాకు అనుగుణంగా సరఫరా చేయాలని పూర్తి సరఫరాకు సంబంధించి తగు ప్రణాళికలను రూపొందించాలని ఆర్.డబ్ల్యు. ఎస్ అధికారులను ఆదేశించడం జరిగింది. అదే విధంగా పెండింగ్ లో ఉన్న స్మశాన వాటికకు నిధుల మంజూరి సంబంధించి త్వరిత గతిన మంజూరి చేయుటకు కృషి చేస్తానని, పనులను త్వరిత గతిన పూరి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించనైనది. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమీషనర్ అంజన్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఈఈ పి.హెచ్ బి. మనోహర, డిప్యూటీ ఈఈ ఆర్.డబ్ల్యూ. ఎస్ సంధ్యా,హెచ్.ఎం.డి. ఏ ఏఈ వెంకన్న, శ్వేత, ఏఈ లోకేష్ రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రెవిన్యూ సదస్సులు, భూ భారతి లో వచ్చిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రెవిన్యూ సదస్సులు, భూ భారతి లో వచ్చిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూకు సదస్సులో వచ్చిన అప్లికేషన్లను త్వరగా






పరిష్కరించాలని ఆదేశించారు. అక్టోబర్ 4వ రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నందున దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. అసైన్డ్, వక్త్, ఎండోమెంట్స్ భూములు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, లు పలు అంశాలపై రెవెన్యూ అధికారులకు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవోలు అశోక్ రెడ్డి,రమణా రెడ్డి, శ్రీదేవి, తహసిల్దార్ లు, తదితరులు హాజరయ్యారు.

## ప్రకృతిని దైవంగా పూజించే పండుగ బతుకమ్మ

భువనగిరి సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి ప్రతినిధి)

కలెక్టరేట్ లోని అన్ని శాఖల ఆధ్వర్యంలో గురువారం ఐదవ రోజు బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుంది అని జిల్లా కలెక్టర్ అన్నారు. తెలంగాణ మహిళల ఆత్మీయత, ఆధ్యాత్మికత, సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుంది అన్నారు. ప్రకృతిని దైవంగా పూజించి పండుగగా బతుకమ్మ పండుగ అన్నారు. ఇలాంటి పండుగలను నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుపవచ్చు అన్నారు. భావి తరాల కు చెందిన పిల్లలకు సంస్కృతి , సాంప్రదాయాలతో పాటు విలువలను కూడా తెలపడం ముఖ్యమన్నారు. మహిళా ఉద్యోగులు కలిసి బతుకమ్మ ఆడి , పాటలు పాడి బతుకమ్మ పండుగ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బతుకమ్మ ఆటపాటలతో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూఅదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, కలెక్టరేట్ మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాత్యాయని దేవి రూపం లో దుర్గమ్మ

### 108 చీరలతో

### ప్రత్యేక అలంకరణ

**చిట్యాల సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



చిట్యాలలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుచున్నాయి. గురువారం 4వ రోజు దుర్గమ్మ శ్రీ కాత్యాయని దేవి గా, ఎరుపు రంగు వస్త్రంలో భక్తులకు దర్శనమిచ్చారు. వరి పిండి అప్పాలు, పెసల్లు నైవేద్యంగా సమర్పించారు. అభయ హస్తాలతో... ఖడ్గం చేతపట్టుకుని సింహవాహనంపై అమ్మవారు దర్శనమిస్తోంది. కాత్యాయనీ మాత అలంకారాన్ని దర్శించుకునేవారికి మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. 108 చీరలతో అమ్మవారికి అలంకరణ చేశారు. భవాని భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తి పాటలు పాడుతూ భజన చేశారు. మహిళలు కుంకుమార్చనలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, సహ అర్చకులు దుర్గేష్ శర్మ, గోవింద్ శర్మ, శుభం, సూరజ్, భక్తులు పాల్గొన్నారు.

## రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**పూలతో పులకించిన ఎన్జీ కళాశాల మైదానం**

**భారీగా తరలివచ్చిన మహిళలు**

**బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్, కలెక్టర్ ఇలా త్రిపాటి నాయక్,వివిధ పార్టీల నేతలు**

**నల్లగొండ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)**


నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో గురువారం రాత్రి రెడ్డి జాగృతి ఆధ్వర్యంలోని నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను



తీసుకువచ్చి తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ ఆటపాట ఆడారు. దీంతో ఎన్ జి. కళాశాల ప్రాంగణమంతా మహిళలతో నిండిపోయింది. పూలతోపులకరించిపోయింది. మహిళలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలతో హెూరెత్తించారు. వీటిని తిలకించడానికి పట్టణ ప్రజలంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఇక కళాకారుల తమ ఆటపాటలతోఉర్రూతలూగించారు . చిన్నపిల్లల నుంచి పెద్ద వారు సైతం బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొని మహిళతో కలిసి బతుకమ్మ ఆడారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కూడా ఈ బతుకమ్మ సంబరాలలో పాల్గొని బతుకమ్మ ఆడారుఈ బతుకమ్మ ఈసంబరాలలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు, మహిళా నేతలు పాల్గొని ప్రసంగించారు. అనంతరం పలువురు మహిళలను సన్మానించి ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి,రెడ్డి జాగృతి సహ వ్యవస్థాపకులు కొట్టం మధుసూదన్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జ జగన్మోహన్ రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షులు అలుగుబెల్లి రామ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గాదే సైదిరెడ్డి, నాయకులు కోట్ల అశోక్ రెడ్డి, మందడి సంధ్యారెడ్డి, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, మైల మురళీధర్ రెడ్డి, రామిడి శ్రావణి రెడ్డి, బొబ్బలి గణేష్ రెడ్డి, కోమటిరెడ్డి అరుణ రెడ్డి, గుండ్రెడ్డి వెంకట్రెడ్డి, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, బీరం స్వాతి రెడ్డి, జినుగు జ్యోతి రెడ్డి, కేతిరెడ్డి కవితా రెడ్డి, నామి రెడ్డి వెంకట్ రెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, నందికొండ గీతారెడ్డి, నాగమణి రెడ్డి, సూరెడ్డి సరస్వతి రెడ్డి, దుబ్బరూప, బతుకమ్మ సంబరాల రాష్ట్ర కార్య నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కాత్యాయని దేవి అలంకారంలో కనకదుర్గ



-ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

నిడమనూరు ,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి): నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిడమనూరు రాజన్నగూడెం , ముకుందాపురం,బొక్కమంతులవహాడ్,రేగులగడ్డ, నారమ్మగూడెం,తుమ్మడం,ముప్పారం, గ్రామాలలో గురువారం కనకదుర్గ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం నాల్గోవ రోజు అమ్మవారు కాత్యాయని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.అర్చకులు శ్రీనివాస్ శర్మ, మోహన్ శర్మలు అమ్మవారిని కాత్యాయని దేవిగా అలంకరించారు.నిడమనూరు రాత్రి వేళల మండపాల వద్ద భజన కార్యక్రమాలు హరికథ పారాయణం నిర్వహిస్తున్నారు. దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూ తమ దైవభక్తిని చాటుకుంటూ యువతలో దైవభక్తిని నింపుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

# దుర్గ మాత దేవి నవరాత్రులకు ఆర్థిక సహాయం

**మునుగోడు, సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని గంగోరి గూడెం గ్రామంలో ఉన్న శ్రీ దుర్గా మాత దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మునుగోడు బీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం అమ్మవారు ఉత్సవాలకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయంగా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కమిటీ సభ్యుల మందుల సత్యం నీకి శాలువాతో కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ సభ్యులు మరియు కమిటీ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# పాఠశాల భవన నిర్మాణ పనులను తక్షణమే మొదలుపెట్టాలి .. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మునుగోడు లో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను తక్షణమే మొదలుపెట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ డబ్ల్యు ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె







మునుగోడు తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ భారతి దరఖాస్తులు, భూములకు సంబంధించిన సమస్యలు, దరఖాస్తుల పరిష్కారం, తదితర వివరాలను తహసిల్దార్ నరేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే రైతులు, ప్రజల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అదేవిధంగా ప్రజావాణి ఫిర్యాదులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కానందున అక్కడినుండే ఈ డబ్ల్యూ ఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే పాఠశాల నిర్మాణ పనులను మొదలు పెట్టాలని ఆదేశించారు. స్థలానికి సంబంధించిన అడ్వాన్స్ పొజిషన్ వివరాలను జిల్లా కలెక్టర్ చండూర్ ఆర్డీవో శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలకు వెళ్లే రహదారి, పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఉల్లిధరలతో కర్నూలు రైతు దిగాలి

## సాగు పెరిగినా..దక్కని గిట్టుబాటు ధరలు

**కర్నూలు,**

రాష్ట్రంలో ఉల్లి ఘాటు క్రమంగా పెరగాల్సిన ప్రస్తుత సీజన్లో రైతులు దిగాలు పడ్డారు. ధరలతో సామాన్యులు బెంబేలెత్తుతున్నా, రైతులకు మాత్రం గిట్టుబాటు కావడం లేదు. 1200కు క్వింటా అని ప్రభుత్వం చెప్పినా ఆ ధరలు కూడా రావడం లేదంటున్నారు. గత కొన్ని రోజులుగా ధరలు పతనం అవుతున్నాయి. ఇటీవల 25 రూపాయలు ఉన్న ధరలు ఏకంగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలి వర్షాల కారణంగా ఉల్లి సరఫరా ఆగిపోయిందని అంటున్నారు. గతేడాదితో పోలిస్తే మార్కెట్లకు 4-5 వేల క్వింటాళ్ల మేర సరఫరా తగ్గిపోయింది. అయినా రైతులకు మాత్రం ధరలు దక్కడం లేదు. దీంతో హోల్సేల్ ధరే కిలో రూ. 20 నుంచి 25కి చేరింది. కర్నూలు జిల్లాలో మార్కెట్లోకి ఉల్లి ఈ యేడు భారీగా చేరింది. వర్షాల పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు అనుకున్నంత జరిగినా ధరలు మాత్రం పెరగడం లేదని అంటున్నారు. పొరుగు రాష్ట్రాల్లో ఇటీవలి వర్షాలు, వరదల కారణంగా దిగుబడి తగ్గడంతో ధర కొండెక్కుతుందని భావించారు. దీంతో ఇక్కడి రైతులకు డిమాండ్ వస్తుందని భావించారు. ఈ యేడు దేశంలో ఉల్లి సాగు విపరీతంగాపెరగడంతో ధరలు దిగివచ్చాయి. కేవలం పది రోజుల వ్యవధిలోనే కిలో ఉల్లి ధర రూ. 10 నుంచి రూ. 15 వరకు మాత్రమే అమ్ముడువతోంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో 20 రూపాయలు పలుకుతుండగా ఇది మరింత పెరిగే అవకాశం లేదు. రాష్ట్రంలో ప్రధానంగా ఉల్లి సాగు గద్వాల, వనపర్తి, మహబూబ్నగర్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, వికారాబాద్, కొంతమేర కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో సాగవుతుంది. రాష్ట్రం నుంచి వస్తున్న ఉల్లితో పూర్తిస్థాయిలో అవసరాలు తీరే అవకాశం లేకపోవడంతో పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సి వచ్చేది. సాధారణంగా రాష్ట్ర మార్కెట్లకు మహారాష్ట్రలోని షోలాపూర్, ఔరంగాబాద్, నాసిక్, కర్ణాటకలోని శివమొగ్గ, రాయచూర్ ప్రాంతాలు, మధ్యప్రదేశ్లోని భోపాల్ నుంచి దిగుమతులు ఉంటాయి. అలాగే ఏపీలోని కర్నూలు నుంచి కూడా ఉల్లి సరఫరా అవుతుంది. అయితే ఈ ఏడాది మహారాష్ట్ర, కర్ణాటకల్లో కురిసిన కుండపోత వర్షాలతో ఉల్లి సాగుకు భారీ నష్టం వాటిల్లింది. కానీ కర్నూలు రైతులు విపరీతంగా సాగు చేయడంతో దిగుబడులు పెరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉల్లి వ్యాపారులు నిల్వలు పెంచడంలేదు. మొత్తంగా దిగుబడులు పెంచిన కర్నూలు రైతులు ధరలు లేక డీలా పడ్డారు.